తెలుగు

# సరళ భారతి

## ఏడవ తరగతి



# భారత సంవిధానము

## పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష, ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్తత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టి కృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరం కృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ ఆరు నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

# ముఖచిత్ర కథనం

మీరు మహారాష్ట్రలో తెలుగు భాషను అభ్యసిస్తున్నారు. కాబట్టి మీ కోసం మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సాంస్కృతిక మేళవింపుగా ఈ పుస్తకం యొక్క ముఖచిత్ర, మలిచిత్రాలు రూపొందించబడ్డాయి.

ముఖచిత్రంలో మహారాష్ట్ర దక్షిణ ముంబయి అరేబియా సముద్ర తీరంలోని **'గేట్‌వే ఆఫ్ ఇండియా'** చిత్రించబడింది. ఇది బెసాల్ట్ (అగ్గి) రాయి, కాంక్రీట్లతో కట్టిన 26 మీటర్ల ఎత్తుగల కమానుదర్వాజ. ఇది ఒక ప్రముఖ పర్యాటక స్థలం మరియు స్థానికులు సాయంత్ర వ్యాహ్యాళికై చేరేచోటు. ఇచ్చటి నుండి ఎలిఫెంటా గుహలు, అలీబాగ్, మాండ్వాలకు లాంచీ ప్రయాణాలు ఎంతో ఆహ్లాదకరం.


మలిచిత్రం (అట్టవెనుక చిత్రం)లో ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లాలోని **'ఉండవల్లి గుహలు'** చిత్రించబడ్డాయి. ఇవి ఒక పర్వత సముదాయంలో చెక్కబడిన గుహాలయాలు. అంటే పర్వతం లోపలికి తొలుచుకుంటూ వెళుతూ మధ్యలో స్తంభాలు వాటిపై లతలు, గుహలోపల గోడలపై దేవతాప్రతిమలు చెక్కబడ్డాయి. ఇవి క్రీ.శ. 4, 5 శతాబ్దాలకు చెందినవని చరిత్రకారులు భావిస్తున్నారు. ఇక్కడ నాలుగు అంతస్థులలో ఆలయాలు నిర్మించారు. ఈ గుహాలయంలో ఒకే రాతితో చెక్కబడిన దాదాపు 20 అడుగుల అనంత పద్మనాభస్వామి ప్రతిమ కలదు. దీనిని దర్శిస్తే ఆనాటి శిల్పుల ఘనత తెలుస్తుంది. వీటి చుట్టూ పచ్చని పంటపొలాలు కనువిందు చేస్తాయి.

అలాగే దాని ప్రక్క ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లాలోని చారిత్రక పట్టణమైన **'లేపాక్షిలోని నంది'** చిత్రించబడింది. ఇది ఏకశిలానిర్మితం. జీవం ఉట్టిపడేలా ఠీవిగా కూర్చున్న భంగిమలో చెక్కబడిన 4.5 మీటర్ల ఎత్తుగల నంది. **''లేపాక్షి బసవయ్య లేచిరావయ్య''** అనువిధంగా ప్రసిద్ధి గాంచినది. ఇచ్చట వీరభద్రస్వామి గుడిలోని వ్రేలాడే స్తంభం మొదలైనవి ఆనాటి శిల్పుల ప్రావీణ్యాన్ని ఈనాటికీ చాటి చెబుతున్న అద్భుత సృష్టి అనకతప్పదు.

వీటి తరువాత మలిచిత్రంలో చిత్రించిన **'చార్మినార్'** దాదాపు 400 సంవత్సరాల చరిత్ర కలిగి ప్రపంచంలో అద్భుత కట్టడంగా ఖ్యాతి గాంచినది. ఇందులో నాలుగు మీనార్లు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి గనుక చార్మినార్ అంటారని తెలుసు. కానీ తరచి చూస్తే దీనిలోని అన్ని కొలతలు, లెక్కింపులు నాలుగుతో భాగించేలా ఉంటాయి. దీనిని మహమ్మద్ ఖులీ ఖుతుబ్‌షా 1591వ సంవత్సరాన ప్లేగు వ్యాధి నివారణకు గుర్తింపుగా కట్టించాడు. వీటిని గురించిన అధిక వివరాలు అంతర్జాలంలో చదవగలరు.

ఇవి **వాటర్ కలర్ లాండ్ స్కేప్** శైలిలో చిత్రింపబడ్డ **స్పాట్ పెయింటింగ్స్.** అంటే ఆయా కట్టడాలు, వస్తువులు మొదలగువాటికి ఎదురుగా కూర్చుని అప్పటికప్పుడు చిత్రించినవి. మీరు కూడా విహారయాత్ర లేదా పర్యటనలకు వెళ్ళినపుడు ప్రత్యక్షంగా చూసిన వాటిని చిత్రించండి. ఇది ఒక చక్కని వ్యాసంగం (అభిరుచి).

ప్రభుత్వ తీర్మానం క్రమ సంఖ్య: అభ్యాస్-2116/(ప్ర.క్ర.43/16) ఎస్‌డి-4 తేదీ 25.4.2016 అనుసారం స్థాపించబడిన సమన్వయ సమితి యొక్క తేదీ 3.3.2017 రోజున జరిగిన సభలో ఈ పాఠ్యపుస్తకమును నిర్దేశించుటకుగాను అనుమతి ఇవ్వబడినది.



తెలుగు

# సరళ భారతి

## ఏడవ తరగతి

మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411 004.

మీ స్మార్ట్‌ఫోన్‌తో DIKSHA APP నుపయోగించి పాఠ్యపుస్తకంలో మొదటి పుటలోని QR CODE ను స్కాన్ చేసిన డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు ప్రతి పాఠంలోని QR CODE ను స్కాన్ చేసిన ఆ పాఠానికి సంబంధించిన అధ్యయన-అధ్యాపనలకు ఉపయుక్తమగు దృక్-శ్రావ్య సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ప్రచురణ : 2017
పునర్ముద్రణ: 2021

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేనిదే ఈ పుస్తకమునందలి ఏ భాగమును ఉటంకించుట లేదా పునర్ముద్రించుట చేయరాదు.

**తెలుగు భాషా సమితి :**
**శ్రీమతి భమిడిపాటి శారద**– అధ్యక్షులు
**శ్రీమతి టి. సుశీల**– సభ్యులు
**శ్రీమతి ఎమ్. విద్యా బెనర్జీ**– సభ్యులు
**శ్రీమతి కె. అనూరాధ**– సభ్యులు
**శ్రీ భూమనపల్లి విజయభాస్కర్‌రెడ్డి**– సభ్యులు
**డా॥ శ్రీమతి తులసీభారత్,** సభ్య కార్యదర్శి

**తెలుగు భాషా అధ్యయన మండలి:**
**శ్రీమతి వి. రాజేశ్వరి,**
**శ్రీ కె.వై. కొండన్న**

**ప్రధాన సంయోజకులు:**
**డా॥ శ్రీమతి తులసీభారత్,**
విశేషాధికారిణి– తెలుగు,
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

**ప్రకాశకులు :**
**శ్రీ వివేక్ ఉత్తం గోసావి**– నియంత్రకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, ప్రభాదేవి, ముంబయి–25.

**నిర్మితి :**
**శ్రీ సచ్చితానంద అఫ్లే**– ముఖ్య నిర్మితి అధికారి
**శ్రీ సందీప్ అజ్‌గావ్‌కర్**– నిర్మితి అధికారి

**ముఖచిత్రం:**
శ్రీ గండూరి శ్రీనివాస్

**చిత్రములు :**
శ్రీ కిషోర్ గిరిధారి, శ్రీ రాజేంద్ర గిరిధారి

**అక్షరకూర్పు :**
**క్వింటెక్స్,** ముంబయి

**కాగితము :**
70 జి.యస్.ఎమ్ క్రీమ్‌వోవ్

**ముద్రణాదేశము :**N/PB/2021-22/Qty.

**ముద్రణ :** M/s

## ప్రస్తావన

ప్రియమైన విద్యార్థి మిత్రులారా,

మీరు మహారాష్ట్రలో ఇంగ్లీషు మాధ్యమంలో చదువుతున్నప్పటికి మాతృభాష మీది మమకారంతో ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని అందిపుచ్చుకొని ఐదవ తరగతి నుండి (50 మార్కుల) హిందీతోపాటు (50 మార్కుల) తెలుగు భాషను అభ్యసిస్తున్నారు. ఈ సంవత్సరం మీ అందరికీ ఏడవ తరగతి నూతన సరళభారతి పాఠ్యపుస్తకం స్వాగతం పలుకుతున్నది. ఈ పుస్తకాన్ని మీకు అందించుచున్నందులకు మిక్కిలి ఆనందంగా ఉన్నది.

గేయాలు పాడటం, కథలు చదివి కల్పనా జగత్తులో విహరించడం, హాస్యకథలు, చమక్కులు చదివి ఒకరితో ఒకరు చెప్పుకొని కడుపారా నవ్వుకోవడం మీకిష్టం. ఇక పదవినోదాలు పూరించడం అంటే చెప్పనక్కరలేదు. ఎగిరి గంతేసి మరీ పూరిస్తారు కదూ. అందుకే వాటన్నింటినీ ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగింది. నీతిపద్యాలు నేర్చుకుంటే జీవితంలో ఆయా సందర్భాలలో అవి తప్పక జ్ఞప్తికి వస్తాయి. కర్తవ్యాన్ని బోధిస్తాయి. మార్గం చూపుతాయి.

అలాగే........

- మన సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకొని ఆచరించడం.
- ఎన్నో భాషాసంస్కృతులకు నిలయమైన మన దేశపు ఆచార వ్యవహారాలన్నింటిని ఆదరించి అభిమానించడం.
- సత్యమార్గాన్ని అవలంబించడం వంటి మూల్యాలను అవగతం చేసుకోవడం.
- మనం చక్కగా జీవిస్తూ ఇతరులు కూడా సౌఖ్యంగా జీవించడానికి తోడ్పడే జీవన కౌశల్యాలను అభివృద్ధి పరచుకోవడం మొదలగు వాటినన్నింటిని కథలు, గేయాల రూపంలో చెబితే మీకు నచ్చుతాయి, మనస్సుకు హత్తుకుంటాయని ఆవిధంగా కూర్చడం జరిగింది. వీటన్నింటిని చక్కగా అవగాహన చేసుకొని పాటించండి.

అలాగే మీరు తెలుగు భాషలో చక్కగా సంభాషించడం, మీ మనోభావాలను ఆత్మవిశ్వాసంతో వెళ్ళడించడం, ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం వంటి దైనందిన జీవనంలో ఆవశ్యకమైనవి నేర్చుకోవడానికి అనువైన అంశాలు కూడా చేర్చబడినాయి. వాటన్నింటిని చక్కగా అభ్యసించాలని ఆశించడమైనది. ఇతరులు చేసి చూపడంకన్నా మీరే స్వయంగా చేయటం అంటే మీకు ఉత్సాహమెక్కువ! అవునా! అందుకే వీలైనన్ని కృత్యాలు ఇవ్వడం జరిగింది. వాటిలో పాల్గొనండి. మీరు మీ ఉపాధ్యాయులు కలిసి మరిన్ని కృత్యాలను రూపొందించుకొనవచ్చును.

కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లు వాడటంలో నేర్పరులు కదా! మీరు. కాని ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని సదుపయోగం చేసుకోవాలి సుమా! అందుకే అచ్చటచ్చట మీ అధ్యయనానికి సహకరించే అంతర్జాలం(ఇంటర్నెట్) సహాయంతో చేయవలసిన కృత్యాలు కూడా ఇవ్వబడ్డాయి.

పదండి! ఈ పాఠ్యపుస్తకాధ్యయనం ప్రారంభించండి. మీ భవిష్యద్విద్యకు శుభాభినందనలు.

(డా॥ సునిల్ మగర్)
సంచాలకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె–4

స్థలం : పుణె
తేది : 28 మార్చి 2017

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య**
**సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ**
నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధిలే నా ఆనందానికి మూలం.

## భాషావిషయ అధ్యయన ఫలితాలు- ఏడవ తరగతి (తెలుగు-సంయుక్త భాష)

### అధ్యయన-అధ్యాపన ప్రక్రియ

- విద్యార్థులందరికి (భిన్న రూపాలలో సమర్థులైన పిల్లలతో సహా) వ్యక్తిగత, సామూహిక రూపంలో అవకాశం, ప్రోత్సాహం ఇవ్వాలి.
- తమ భాషలో మాట్లాడుటకు, చర్చించుటకు అవకాశం ఇవ్వాలి.
- ఉపయోగించే భాషలోని సూక్ష్మ, భేదాల గురించి చర్చించుటకు అవకాశం కల్పించాలి.
- క్రియాత్మకంగా మరియు జాగరూకతతో ఉండుటకు తయారు చేయబడే సాహిత్యాన్ని (ఉదా: వార్తాపత్రికలు, పత్రికలు, సినిమాలు మరియు ఆడియో-వీడియో సాహిత్యాలు మొదలగునవి) చూచుటకు, వినుటకు, చదువుటకు, రాయుటకు అవకాశం ఇవ్వాలి.
- సమూహంగా పనిచేయునపుడు ఒకరి పనుల గూర్చి మరొకరు పరస్పరం చర్చించుటకు, అభిప్రాయాలను వ్యక్తపరచుట, గ్రహించుటకు అవకాశం ఇవ్వాలి.
- తెలుగుతోబాటు తమ భాషలోని సాహిత్యాన్ని చదువుటకు, అలాగే రాయుటకు అవకాశం మరియు వాటిపై చర్చించుటకు స్వేచ్ఛ నివ్వాలి.
- తమ భాషను చదువునపుడు రాతపనికి సంబంధించిన పదకేళి, గడినుడులను కూడా చేసే ఏర్పాటు చేయండి.
- తెలుగు భాషలోని సందర్భానుసారం భాషయొక్క విశ్లేషణ (వ్యాకరణం, వాక్యరచన, విరామచిహ్నాలు మొదలగునవి) చేయడానికి అవకాశం ఇవ్వాలి.
- ఊహాశక్తి మరియు సృజనాత్మకతను అభివృద్ధిపరచు క్రియలు ఉదా. అభినయం, మూకాభినయం, కవితలు, పాఠాలు, సృజనాత్మక లేఖనం, వివిధ సంభాషణలు మొదలగు వాటిని ఏర్పాటు చేయాలి. వాటి తయారికి సంబంధించిన లిఖిత సాహిత్యం మరియు నివేదిక లేఖనానికి అవకాశం కల్పించాలి.
- సాహిత్యం మరియు సాహిత్య తత్వాల అవగాహనను పెంపొందించుకొనుటకు అవకాశం ఇవ్వాలి.
- నిఘంటువును ఉపయోగించుటకు ప్రోత్సహించాలి.

### అధ్యయన ఫలితాలు

07.LN.01 చూసిన మరియు విన్న సంఘటనల (ఉదా: స్థానిక, సామాజిక సంఘటనలు కార్యక్రమాలు) గురించి తడబడకుండా చెబుతారు ప్రశ్నిస్తారు. అభిప్రాయాన్ని వెలిబుచ్చుతారు.

07.LN.02 చూసిన, విన్న సంఘటనలు/కథలు/అంశాలు మొదలగు వాటిని తమ భాషలో కథనం చేస్తారు. రాస్తారు.

07.LN.03 రేడియో, దూరదర్శిని, వార్తాపత్రికలు, ఇంటర్‌నెట్ మొదలగు వాటి ద్వారా చూసినవి, విన్న సంఘటనలు తమ మాటలలో తెలుపుతారు. అదే విధంగా వాటిని ఉపయోగించి అధిక సమాచారం పొందుతారు.

07.LN.04 వివిధ ప్రసార మాధ్యమాలలో ప్రసారితమయ్యే వార్తలు, చర్చలు, సంవాదాలు అర్థవంతంగా వింటారు.

07.LN.05 సార్వజనిక స్థలాలలోని సూచనలను అర్థవంతంగా వింటారు.

07.LN.06 వివిధ విషయాల కొరకు, వివిధ ఉద్దేశాల కొరకు తగిన విరామచిహ్నాలు ఉపయోగించి రాస్తారు.

07.LN.07 వివిధ సందర్భాలలో, వివిధ ఉద్దేశానుసారం వ్రాయునపుడు పదాలు, వాక్యాలు, సామెతలు, జాతీయాలు, సందర్భానుసారం ఉపయోగిస్తారు.

07.LN.08 పాఠ్యాంశాలు (పాఠం, గేయం, వినోదం, పాటలు మొదలగునవి) శ్రద్ధగా విని వాటి ఆనందాన్ని గ్రహిస్తారు. వాటి టేపులను శ్రద్ధగా వింటారు.

07.LN.09 ఇష్టమైన కథలు, వినోదాలు, గేయాలు అభినయంతో ప్రదర్శిస్తారు.

07.LN.10 వార్తాపత్రికలు, మాసపత్రికలు మరియు పుస్తకాలలోని బాలసాహిత్యాన్ని అర్థవంతంగా చదివి ఆస్వాదిస్తారు. సేకరిస్తారు.

07.LN.11 సార్వజనిక ప్రదేశాలలోని సూచనలను అర్థవంతంగా చదువుతారు.

07.LN.12 ఇళ్ళు, పరిసరాలలో జరిగే అనౌపచారిక సంభాషణలను అర్థవంతంగా వింటారు.

| అధ్యయన-అధ్యాపద ప్రక్రియ | అధ్యయన ఫలితాలు |
|---|---|
| • భాషా సమృద్ధి కొరకు బాలసాహిత్యంతోబాటు ఇతర సాహిత్యాలను సేకరించుట, ప్రదర్శించుటకు అవకాశం కల్పించాలి.<br>• పరిపాఠ్ మరియు ఇతర కార్యక్రమాల ద్వారా సూక్తులు, వివిధ విషయాలను సేకరించి, పొందుపరచి ప్రదర్శించుటకు అవకాశం కల్పించాలి.<br>• పరిసరాలలోని వివిధ స్థలాలు, తారసపడే వివిధ వ్యక్తుల గురించి తమ అభిప్రాయాలను వెల్లడించుటకు అవకాశం కల్పించాలి. | 07.LN.13 పెద్దలు సంభాషణలో, మిత్రులతో జట్టు పనిలో భాగస్వామియై తమ అభిప్రాయాలను స్పష్టంగా అమర్చుతారు.<br>07.LN.14 ఇచ్చిన పదాలు, పదసమూహాలు, సామెతలు, జాతీయాలు నిత్యజీవనంలో ఉపయోగిస్తారు. సంగ్రహిస్తారు.<br>07.LN.15 యోగ్య వేగంలో అర్థవంత ప్రకాశ పఠనం. మౌన పఠనం చేస్తారు.<br>07.LN.16 భాషా క్రీడలు సందర్భంలో సమాచారం చెబుతారు.<br>07.LN.17 ఇళ్ళు, పాఠశాల, సమాజం, పరిసరాలలో జరిగే ఉపక్రమాలలో పాల్గొంటారు.<br>07.LN.18 ఇవ్వబడిన పరిచ్ఛేదాన్ని అర్థవంతంగా చదివి సరియైన శీర్షికను ఇస్తారు.<br>07.LN.19 ఇవ్వబడిన అంశంపై ప్రశ్నావళిని తయారు చేసి రాస్తారు.<br>07.LN.20 పరిసరాలలో సామాజిక సమస్యలపై జాగృతిపరచి వాటి గురించి ఆలోచనలను అమరుస్తారు/ చేస్తారు.<br>07.LN.21 వినోదాలను చదివి వాటి ఆనందాన్ని పొందుతాడు<br>07.LN.22 లేఖనం చేయునపుడు రెండు పదాల మధ్య సరియైన స్థలాన్ని వదులుతారు/ఉంచుతారు<br>07.LN.23 పరిచ్ఛేదాన్ని తప్పులు లేకుండా అనులేఖనం మరియు శృత లేఖనం చేస్తారు.<br>07.LN.24 చిత్రం/సంఘటన వర్ణన తన మాటలలో/సొంత మాటలలో రాస్తారు.<br>07.LN.25 వ్యాకరణ అంశాల సమాచారం పొందుతారు మరియు వాటిని సరిగా ఉపయోగిస్తారు.<br>ఉదా.: క్రియా విశేషణ అవ్యయం, పూర్ణవిరామము, స్వల్ప విరామం, ప్రశ్నార్థక చిహ్నం, అవతరణ చిహ్నాలు (ఇన్‌వర్టెడ్ కామాలు), శుద్ధలేఖన నియమాలు.<br>07.LN.26 నిఘంటువును అకారాదిక్రమంలో చూస్తారు. |

## ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు.....

1. ఈ పాఠ్యపుస్తకము విద్యార్థులే స్వీయ జ్ఞాన నిర్మాతలు అను జ్ఞాన నిర్మితి సిద్ధాంతము ననుసరించి, కృతి ప్రాధాన్యంగా రూపొందించబడినది. కనుక దీని అధ్యాపనము గూడ ఆ రీతిలోనే చేయవలసినది.

2. ఇంగ్లీషు మాధ్యమంలో చదువుతూ 5వ తరగతి నుండి మాత్రమే తెలుగును అభ్యసిస్తున్న కారణంగా వారికి తగిన స్థాయిననుసరించి పాఠాల అభ్యాసాలు ఎంపిక చేయబడినవి. కావున అధ్యాపన ప్రక్రియ కూడా ఈ విధంగా స్థానిక పరిస్థితులకనుగుణంగా మార్పులు చేసుకోవలెను.

3. ఏ పనైనా చక్కగా నెరవేరాలంటే ఆ పనిని గురించిన అవగాహన, ఉత్సాహం పెంపొందాలి. ఆ దృష్టితోనే పాఠాలను వైవిధ్యంతో కూడిన 'నేపథ్య'లతో ప్రారంభించడం జరిగింది.

4. పాఠాల స్వభావాన్నిబట్టి బోధనావ్యూహాలు ఎంపిక చేసుకోవాలి. విద్యార్థులకు ప్రశ్నించే అవకాశం కల్పించాలి. అధ్యయన అధ్యాపన ప్రక్రియలో విద్యార్థులందరూ భాగసామ్యం తీసుకొనేలా పాఠాలు బోధించేటప్పుడు కథలో కొంత భాగాన్ని చెప్పి మిగతా అంశం విద్యార్థులచేత చదివించాలి. కొన్ని ప్రశ్నల విషయంలో ఒకే ప్రశ్నకు అనేక రకాల సమాధానాలు కూడా అంగీకరించాలి.

5. పాఠ్యాంశ అధ్యాపన సమయంలో సందర్భానుసారంగా నైతిక, మానవీయ విలువలు, కళలు, సంస్కృతి, సమానత్వం, శాస్త్రీయ దృక్పథం, పర్యావరణ పరిరక్షణ, ప్రత్యేకావసరాలు గల పిల్లలపట్ల సహానుభూతి మొదలగు అంశాలు చర్చించాలి. పిల్లలకు తెలియ చెప్పాలి. వారిలో పరివర్తన కోసం ప్రయత్నించాలి. ఆచరించేలా చూడాలి.

6. పాఠాలపైన, పద్యాలపైన విద్యార్థులు తమ సొంత అభిప్రాయాలు ప్రకటించే అవకాశం కల్పించాలి. వారి భావాలను ఖండించడం, విభేదించడం చేయరాదు. విద్యార్థులు విషయాన్ని బహుకోణాల్లో ఆలోచించి విశ్లేషించేలా అవకాశం కల్పించాలి. ఆ విధంగా సమస్యలను వారే పరిష్కరించుకొని, ఒత్తిడికి లోనుగాకుండునట్లు తర్ఫీదు నివ్వాలి.

7. నిత్యజీవితంలో ఇంగ్లీషు, మరాఠీ, హిందీ, తెలుగు భాషలలో సూచనలు, ప్రకటనలు వంటి అతిముఖ్యమైన విషయాలను అర్థం చేసుకోవలసిన ఆవశ్యకత అనునిత్యం ఎదురౌతుంది. అందుకుగానూ ఈ భాషలలోని అంశాలను అనువాదం చేయగల నైపుణ్యం పెంపొందించుటకుగానూ, **'అవగాహన చేసుకుందాం–అనువాదం చేద్దాం'** పొందుపరచబడింది.

8. తెలుగు భాషాసౌందర్యాన్ని, మాధుర్యాన్ని ఆస్వాదించే ప్రేరణ, భాషలలో గమ్మత్తును తెలుసుకొని ఆనందించే అవకాశం తద్వారా మాతృభాషపై మమకారం పెంపొందించుట కొరకు **'భాష–సౌందర్యం'**,**'భాష–గమ్మత్తు'** ఇవ్వడం జరిగింది. ఉపాధ్యాయులు ఈ విధంగా ప్రోత్సహిస్తు, విద్యార్థుల సహభాగంతో మరికొన్ని తయారు చేయవచ్చు.

9. పఠనం అనేది చక్కని అభిరుచి. దానిని పెంపొందించాలనే దృష్టితో **'గ్రంథాలయ సమయం'** అచ్చటచ్చట చేర్చబడింది. అది ప్రత్యక్షంగా తప్పక అమలు జరిగే విధంగా చూడాలి. అందులకుగాను పత్రికల కత్తిరింపులను, అంతర్జాలాన్ని ఉపయోగించుచూ సునాయాసంగా సాధ్యపరచవచ్చు. అంతేగాక పాఠ్యపుస్తకంలో కేవలం పఠనం కోసం కూడా ఒక పాఠం ఇవ్వడం జరిగింది.

10. అధ్యన నైపుణ్యాలు: ఈ తరగతి పూర్తయ్యేసరికి లేఖనా సామర్థ్యం, అంతర్జాలం ద్వారా ప్రామాణికమైన సమాచారాన్ని గ్రహించి ఉపయోగించడం, సాధారణ నిఘంటువు, ఆన్‌లైన్ లభ్యమగు నిఘంటువులను ఉపయోగించడం మొదలగు విషయాల్లో నైపుణ్యాన్ని సంపాదించేటట్లు ప్రోత్సహించాలి.

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | పాఠం పేరు | కవి/రచయిత | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సమైక్య భారత చరితం | – కీ.శే. గిడుగు రాజేశ్వరరావు | 1–3 |
| 2. | సంచిలో ఏనుగు | | 4–7 |
| 3. | సుభాషితాలు | | 8–10 |
| 4. | ప్రకృతి ధర్మం | – శ్రీ బెలగాం భీమేశ్వరరావు | 11–14 |
| * | మహిళా శాస్త్రవేత్తలు | | 15 |
| 5. | గురువులకిదే మా వందనం | – డా॥ ఆచార్య తిరుమల | 16–17 |
| 6. | దసరా | | 18–20 |
| 7. | సత్య మార్గము | – శ్రీ రెడ్డి రాఘవయ్య | 21–22 |
| 8. | కలం స్నేహం | | 23 |
| 9. | అన్నీ మంచి శకునాలే | – డా॥ మహీధర నళినీమోహన్ | 24–26 |
| 10. | పుస్తక ప్రియుడు | | 27–29 |
| 11. | పులగం – నెయ్యి | – శ్రీ పెండెం జగదీశ్వర్ | 30–32 |
| 12. | సాలెపురుగు – ఈగ | | 33–36 |
| 13. | విలువైనవి | – శ్రీమతి ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మి | 37–40 |